
సేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
శుక్రవారం 1 ఆగష్టు 2025 పేజీలు 8



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో..

## మహబూబ్‌నగర్ క్లస్టర్ అభివృద్ధి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మహబూబ్ నగర్, బూత్ పూర్, జడ్చర్ల మూడు పట్టణాలతో క్లస్టర్ ఏర్పాటు
- మహబూబ్ నగర్ క్లస్టర్ అభివృద్ధికి 975.48 కోట్ల రూపాయలతో నివేదిక తయారు చేసిన ఎమ్మెల్యే యెన్నం
- ఎంపి డికె అరుణ తో కలిసి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కి క్లస్టర్ నివేదిక అందించిన ఎమ్మెల్యే
- మహబూబ్ నగర్ క్లస్టర్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహబూబ్‌నగర్ క్లస్టర్ (మహబూబ్ నగర్, జడ్చర్ల, బూత్ పూర్)ను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ని భారత పార్లమెంటు భవనం మహబూబ్‌నగర్ ఎంపిడికె అరుణతో కలిసి మహబూబ్‌నగర్, జడ్చర్ల, బూత్‌పూర్ (మహబూబ్‌నగర్ క్లస్టర్) పట్టణాలకు సంబంధించిన సమగ్ర ప్రణాళికనుఆయన అందజేశారు. మహబూబ్‌నగర్ క్లస్టర్ నందు చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మహబూబ్‌నగర్ క్లస్టర్ గురించి ఎమ్మెల్యేని అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్లస్టర్ యొక్క ఆవశ్యకత అవసరమైన అభివృద్ధి గురించి మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. ఎంపి డికె అరుణ మహబూబ్ నగర్ క్లస్టర్ గురించి మంత్రికి వివరిస్తూ, మహబూబ్‌నగర్ క్లస్టర్‌లోని మూడు నియోజకవర్గాలు కూడా నాపార్లమెంట్ పరిధిలో ఉన్న పట్టణాలే అని, మహబూబ్‌నగర్ క్లస్టర్ అభివృద్ధి వలన లక్షలాది మందికి లబ్ధి చేకూరుతుందని, ఈ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గానికి ఎంతో అవసరమని, ఆమె కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మహబూబ్ నగర్ క్లస్టర్ అభివృద్ధికి అన్ని విధాలా సహాకరిస్తానని హామీ ఇచ్చారు. క్లస్టర్‌కు నిధులు మంజూరు చేయుటకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ యొక్క ప్రాజెక్టు మొత్తం విలువ 975.48 కోట్ల రూపాయలు అని ఆయన చెప్పారు. త్వరలో మహబూబ్ నగర్ క్లస్టర్ ప్రాజెక్టు ద్వారా

మిగతా 2లో

నారాయణపేట్ - కోడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోతున్న

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** నారాయణపేట్ - కోడంగల్ ఎత్తి పోతల పథకం కింద దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాల రైతుల పంట పొలాలను ప్రాజెక్ట్ కింద రాష్ట్ర ప్రభుత్వం 14 లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ రైతులకు మద్దతుగా గురు వారం మండలంలోని కానుకుర్తి గ్రామంలో రైతులను ఉద్దేశించి బీఆర్‌ఎస్‌ఎంఎల్‌సి తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

2లో



## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- గత పాలకులు పేదలను పట్టించుకున్న పాపాన పోలేదు
- దోచుకోవడం దాచుకోవడమే వారి పనిగా పాలన కొనసాగించారు
- పార్టీలకు అతీతంగా కొనసాగుతున్న ప్రజా పాలన
- నూతన రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శవంతంగా నిలుస్తుందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రేషన్‌కార్డు లబ్ధిదారులు కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గంలోని గోపాల్పేట, ఎదుల, రేవల్లి మండలాలకు సంబంధించిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గోపాల్పేట మండలం పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ కలలు, ఆశయాలను నెరవేర్చుతారనే నమ్మకంతో గత పాలకులకు ప్రజలు ఓట్లు వేసి అవకాశం ఇస్తే పది సంవత్సరాల్లో వాళ్లే లబ్ధి పొందారు తప్పప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. గత పాలకులు వాళ్లకు లాభం ఉన్న పనులు మాత్రమే చేశారని ప్రజలకు లాభం చేకూర్చే ఏఒక్క పని చేయలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళల ద్వారా ఉచితంగా 200 కోట్ల ప్రయాణాలు జరిగాయని, ఇందుకు ఆర్టీసీకి రూ. 6630 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు పథకాల్లో కొంత సాంకేతిక సమస్య వల్ల కొంతమంది లబ్ధి చేకూరడం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. ఇంది రమ్మ పథకం పార్టీలకతీతంగా పార దర్శకంగా అర్హులైన వారికి మాత్రమే ప్రతి నియోజకవర్గం లో 3500 ఇళ్ళు మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ. 5.00 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుంద న్నారు. ఇల్లు లేనివారికి రెండ వ దఫా మళ్ళీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మహిళలకు 360 కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను రైతు రుణమాఫీ ద్వారా రాష్ట్రంలోని 26 లక్షల రైతుల రుణాలు మాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే

మిగతా 2లో

## మహబూబ్‌నగర్ క్లస్టర్ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అందులో ప్రధానంగా సామాజిక మౌళిక సదుపాయాలైన విద్యా, వైద్యం, ఉపాధి మరియు సాంస్కృతిక, క్రీడలు, కమ్యూనిటీ సెంటర్లు, ఆడిటోరియంలు, హెల్త్ సెంటర్లు, గ్రంథాలయాల ఏర్పాటు, పార్కుల ఏర్పాటు, ప్రజారవాణా వ్యవస్థ, రవాణా ఆధారిత అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ బలోపేతం, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం, యువత వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి మరియు స్వయం ఉపాధికి మద్దతు ఇవ్వడానికి స్టార్ట్ అప్ ఇంక్యుబేషన్ హబ్‌లను ఏర్పాటు చేయడం, క్రీడా సముదాయాలు ఏర్పాటు చేయడం, ఫంక్షన్ హాల్స్ ఏర్పాటు చేయడం, మరియు గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేసి, ఉద్యానవనాలు తోటలు మరియు ఆడవులతో సహా పట్టణంలో పచ్చని ప్రదేశాల అభివృద్ధి పర్యావరణ స్థిరత్వం మెరుగుపరచడం మొదలైన అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాకే రైతులకు నష్టం చేకూర్చే విధంగా మఖ్తల్ నారాయణపేట నియోజకవర్గాలను ఎండబెడుతూ తన సొంత నియోజకవర్గానికి నీటిని తరలించుకు పోతున్నారన్నారు. ప్రాజెక్ట్ అంచనా వ్యయం తట్టెడు మట్టి తీయకుండానే 4500 కోట్లకు ఎలా పెరిగిందన్నారు. ప్రాజెక్ట్ ప్రారంభం అవ్వగానే 1200 కోట్లు అడ్వాన్స్ ఇచ్చినా కాంట్రాక్టర్లు పని ప్రారభించలేదన్నారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతాన్ని సందర్శించి రైతులకు ప్రత్యేక ప్యాకేజీ అందించి 30-40 లక్షలు ఎకరానికి కల్పించి రైతులను ఆదుకోవాలన్నారు. ఒకవేళ ఇక్కడ ప్రాజెక్టు ఏర్పడితే జనావాసాలు ఉండే ప్రాంతాల్లో తేమ కుంగుబాటు వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి పునరావాస కేంద్రాల ఏర్పాటు తదితర ముందస్తుచర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాపన్ పల్లి మాజీ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్, కానుకుర్తి వెంకట్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత పక్వడా విజయవంతం

### - జేఎసెస్ డైరెక్టర్ సుబ్బారెడ్డి




**పాలమూరు మేజర్‌న్యూస్:** జన శిక్షణ సంస్థన్ ఆధ్వర్యంలో 15 రోజులపాటు చేపట్టిన స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని ఆ సంస్థ డైరెక్టర్ ఎన్ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం స్వచ్ఛత పక్వాడ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత, ముగ్గుల పోటీలు, మొక్కలు నాటడం, క్విజ్ పోటీలు, ర్యాలీలు సభలు వంటి రూపాల్లో నిర్వహించామన్నారు. యువతవృత్తి విద్యలో రాణించాలని, పట్టుదలతో ముందుకు వెళ్లాలని, వృత్తి విద్యతోపాటు సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించేందుకు తాము చేపట్టిన కార్యక్రమాలు ఎంతో తోడ్పడతాయన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాసరావు వృత్తి విద్యలో శిక్షణ పొందుతున్న యువతను, జేఎస్ఎస్ చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో ఆ సంస్థ రిసోర్స్ పర్సన్స్, లబ్ధిదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు సంతోషకరం

### - గద్వాల పర్యటనలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సంతోషకరమైనదని గద్వాల పర్యటనలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ పదిమంది ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయించిన విషయంపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ ఆదేశించడం జరిగిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో పార్టీలు మారిన పదిమంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించడం జరిగిందని ఇదేసందర్భంలో గద్వాల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మారడం జరిగిందన్నారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మూడు నెలల్లోపు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని దానికి అనుగుణంగా స్పీకర్ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని తెలిపారు.

# మోతిఘనపూర్ గ్రామంలో తీవ్ర విద్యుత్ సమస్య...?

### - పంట పొలాలకు నీరు అందక రైతుల అవస్థలు
### - విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని రైతుల డిమాండ్





**బాలానగర్, మేజర్‌న్యూస్:** మోతిఘనపూర్ గ్రామంలో గత 20 రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో తమ పంట పొలాలకు నీరందగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వరి నాట్లు నాటేందుకు వీలు లేకుండా పోయిందని మోతిఘనాపూర్ గ్రామానికి చెందిన పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఈ మేరకు బాలనగర్ మండల పరిధిలోని మోతిగనాపూర్ గ్రామంలో పలువురు రైతులు మీడియా ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు. సంవత్సరం క్రితం తామంతా డీడీలు కట్టడం జరిగిందని, కొత్త ట్రాన్స్ఫార్మర్ మంజూరైనప్పటికీ 100 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు బిగించడానికి స్థానిక విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని? ఆరోపించారు. విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేశారు కానీట్రాన్స్ఫా ర్మర్ ఏర్పాటు చేయలేదన్నారు. విద్యుత్ ఏఈని రైతులు అడిగితే మీది సంవత్సరం మాత్రమే అయింది, సీనియారిటీ ఉన్నవి సంవత్సరానికి పైగా ఉన్నాయి వాటి తర్వాత విడతల వారీగా చేస్తామని తెలిపినట్లు వివరించారు. అయితే అది ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియదు కానీ ఇప్పుడు ఖరీఫ్ కాలం ప్రారంభమైందని వరినట్లు ఇంకా ఎప్పుడు వేయాలో అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించాలని, రైతుల కోరుతున్నారు. సీనియారిటీ ప్రకారం ట్రాన్స్ఫార్మర్లు కేటాయిస్తాం. మండల విద్యుత్ అధికారి చంద్రశేఖర్.. మోతిఘనాపూర్ పలువురు రైతులు ఆరోపిస్తున్నట్లు తాను నిర్లక్ష్యం చేయడం లేదని సీనియారిటీ ప్రకారం పనులు చేస్తున్నామని కొంతవరకు మెటీరియల్ షార్ట్‌ఏజ్ ఉన్నందు వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని మండల విద్యుత్ అధికారి చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు. మోతిఘనాపూర్ రైతుల కంటే ముందుగానే వేరే రైతులు డీడీలు కట్టారని, సీనియార్టీ ప్రకారం తాము ప్రియారిటి ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రెండు మూడు రోజుల్లో వారికి ట్రాన్స్ఫార్మర్లు బిగించి వారి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# అత్తా కోడళ్ళ పరిపాలన సున్నా - మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి జిల్లా ప్రతీ నిధి మేజర్ న్యూస్ (దన్వాడ) :** ఎంపీగా గెలిచిన డీకే అరుణ, ఎమ్మెల్యేగా గెలిచిన పర్ణిక రెడ్డి పరిపాలన గడిచిన 18 నెలల కాలంలో నారాయణపేట నియోజకవర్గం లో సున్నా అని మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్-బీజేపీ కలిసి డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. సొంత మండలం ధన్వాడకు ఒక్క నయా పైసా అభివృద్ధి పని చేయలేదని ఎద్దేవా చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీనీ ఓడించి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అనివార్యమన్నారు. అందుకే బిఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ తెచ్చిన ప్రతియొక్క ప్రథకము ప్రతి గడప గడపకు వెళ్లి గుర్తు చేయాలన్నారు.

# పదవీ విరమణ తప్పనిసరి



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరాం రెడ్డి, ఆయా మండలాల తాసిల్దార్లు , రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ డిపార్ట్మెంటు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మాగనూర్ మేజర్ న్యూస్ :** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. మండలంలో తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మి గురువారం పదవీ విరమణ సందర్భంగా స్థానిక రైతు వేదిక భవనంలో తహశీల్దార్ భాగ్యలక్ష్మి దంపతులకు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అన్నారు. తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్ని సేవలను కొనియాడారు. ఆనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని,పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి)

కొనుగోలు చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు 65 వేల ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో 37,962 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యం ఉండాలని ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ చేయడంజరిగిందన్నారు. కులగణన చేసి బి.సిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ పాస్ చేసి గవర్నర్ కు పంపడం జరిగిందన్నారు. అదేవిధంగా బి.సి రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం అడ్డంకులు సృష్టించి ఆమోదం తెల్పడం లేదన్నారు.

***రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి***

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు రానివారు ఉంటే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గోపాల్పేట, రేవల్లి, ఎదుల మండలాలకు కలిపి 3500 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అందులో 300 కొత్త రేషన్ కార్డులు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తాహసిల్దార్లు పాండు, లక్ష్మీ, మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ రఘు, మాజీ ఎంపీపీ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,

## నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ : కల్వకుంట్ల కవిత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఆర్ కాంప్లెక్స్ లో గురువారం బీసీ బిల్లుల సాకారం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టబోయే 72 గంటల నిరాహారదీక్షకు మద్దతుగా నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష పోస్టర్‌ను విడుదల చేశారు. నిరాహార దీక్షకు తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పూర్తి మద్దతును ప్రకటించారు, ఈ సందర్భంగా యునైటెడ్ పూలే సమన్వయకర్త విజయేందర్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ మరిచిందని బీసీలను మోసం చేసిందని ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందన్నారు, కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారు మౌనం పాటిస్తూ బీసీలకు అన్యాయం చేసే విధంగా ఒకరిపై ఒకరు బురదల్లే ప్రయత్నం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీలను మోసం చేస్తున్నారన్నారు, హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని ఈ దీక్షకు అన్నికుల సంఘాల మద్దతు కూడగట్టడం కోసం కల్వకుర్తికి రావడం జరిగిందని విజయేందర్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, తెలంగాణ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా మహిళా కన్వీనర్ చిలుక మంజుల రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షురాలు మేకల మంజుల శ్రీనివాస్ నేత, జాగృతి జిల్లా నాయకురాలు సుశీల ఈశ్వరయ్య, అనిల్,శేఖర్ గౌడ్ శ్రీరాములు సాదిక్, పార్వతి సాగర్,అనీషా,మంజుల తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి : వైద్యాధికారిని డాక్టర్ సృజన



నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్: సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారిణి డా.సృజన అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో హాస్టల్‌వెల్ఫేర్ ఆఫీసర్ తరంగిణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించకుంటే అనారోగ్యం బారిన పడతారని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, డా.సాయిశ్రీ, ఎఎన్ఎం కవిత, ఆశావర్కర్లు మానస, కమరున్నీసా పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు




**మక్తల్ మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ కుంట జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అధ్యక్షుడు సత్యానారాయణలు తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ లయన్ మణికంఠ గౌడ్, కో చైర్మన్లు లయన్ డాక్టర్ రాజేష్ గౌడ్, లయన్ డాక్టర్ అశోక్, డాక్టర్ మణికంఠ గౌడ్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించి తగు జాగ్రత్తలు వివరించారు.అనంతరం వైద్య శిబిరంకు సహకరించిన డాక్టర్ తిరుపతి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్‌లను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ రేవతి లయన్స్ క్లబ్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీరామ్, రాజుల ఆశిరెడ్డి, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు కర్ని స్వామి, గవినోళ్ల జైపాల్ రెడ్డి, ఆంబాదాస్, రఘు ప్రసన్న భట్, కట్టా వెంకటేష్, కొండా విజయ్, శరణప్ప, వాకిటి రమేష్, భార్గవ్ రాణా, హెల్త్ సూపర్ వైజర్ నిహారిక, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ పాజిటివ్ ప్రాంతాన్ని గుర్తించి మెడికల్ క్యాంపు నిర్వహించాలి

- ఎరువుల దుకాణం ముందు నిల్వ సూచిక బోర్డు పెట్టాలి
- భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**గోపాలపేట మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదైతే ఆ ప్రాంతాన్ని గుర్తించి నివారణ చర్యలు యుద్ధ ప్రాతిపదికనచర్యలు చేపట్టాలని వైద్య అధికారులకు ఆదేశించారు గురువారం ఉదయము జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో పర్యటించారు గ్రోమోర్ ఎరువుల దుకాణం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం గోదాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా గర్భిణీల రిజిస్టార్ మందుల నిల్వలు రక్త పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు మండల పరిధిలోని పొలికపాడులో జులై 26న 8 సంవత్సరాల పాపకు డెంగ్యూ కేసు నమోదైన విషయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు డెంగ్యూ రావడానికి అవకాశం ఎక్కడ ఉందో గుర్తించాలని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల కుటుంబాల సభ్యులకు రక్త పరీక్షలు నిర్వహించాలని ప్రశ్నించారు డెంగ్యూ కేసు నమోదైన వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు పారిశుద్ధ్యం చేయడం రక్త పరీక్షలు చేయడం వైద్య సదుపాయం అందించడం వంటి కార్యక్రమాలు సమానంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు మండలంలోని గర్భిణీలకు అవసరమైన 3,4వ ఏఎన్‌సి పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని చెప్పారు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసుకునే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు ఏరోజుకు ఆరోజు ఎవరెవరికి ఏఎంసి పరీక్షల నిర్వహించాల్సి ఉంది అని వివరాలను మెడికల్ ఆఫీసర్లు వాట్సాప్ గ్రూప్ ద్వారా సూపర్వైజర్లకు సమాచారం పంపించాలని తెలిపారు ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువులు ఉన్నాయని ఎరువులకు వచ్చే రైతులకు అవసరమైన మోతాదులో ఎరువులు ఇవ్వటమే కాకుండా నిర్ణీత ధరకే ఇవ్వాలని ఆదేశించారు దుకాణంలో ఎరువుల నిలువ ధర పట్టిక సూచిక బోర్డు ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ రాసి పెట్టాలని ఆదేశించారు ఎక్కువ ధరలకు అమ్మినట్లు మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు గ్రోమోర్ ఎరువుల దుకాణం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాములో ఉన్న ఎరువుల నిలువలను పరిశీలించిన ఆన్లైన్ రిపోర్టుతో సరిపోల్చి చూశారు ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు భూ భారతి చట్టం 20 25 రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్‌కు ఆదేశించారు రెవెన్యూ సదస్సు ద్వారా వచ్చిన 573 దరఖాస్తుల స్థితిగతులను పరిష్కరించడానికి చేపట్టిన చర్యలను కలెక్టర్ పరిశీలించారు వచ్చిన దరఖాస్తులను సత్వర పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులు గౌడ్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు తాసిల్దార్ పాండు నాయక్ డిప్యూటీ తాసిల్దార్ తిలక్ రెడ్డి తదితరులున్నారు.

# ట్రాన్స్ ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయండి సార్లు

## - వడ్డేపల్లి మున్సిపాలిటీ బీజేపీ నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పైపాడు 1 వార్డులో పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం.పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ బీజేపీ నేతలతో కలిసి పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి గుడి దగ్గర ట్రాన్స్ఫార్మర్ ఉంది. అది ఎలా ఉందంటే చుట్టు ముట్టూ గడ్డి , కళ్ళ కంప ఉంది. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కనీసం రక్షణ కవచం లేదు స్కూలు లేని రోజుల్లో పిల్లలు దాగుడుమూతలు ఆడుకుంటూ ట్రాన్స్ ఫార్మర్ వెనకాలకు వెళుతున్నారు. అమాయక పిల్లలు విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. ట్రాన్స్ ఫార్మర్ నుంచి ఎర్త్ వైర్ల నుంచి పొగలు మంటలు అప్పుడప్పుడు వస్తుంటాయి అనే ప్రజలు చెబుతున్నారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ ఇక్కడ నుండి మార్చు తామని విద్యుత్ అధికారులు పలుమార్లు హామీ ఇచ్చి మార్చడం లేదని చుట్టుపక్కల మహిళలు చెబుతున్నారు. దయచేసి ఈ ట్రాన్సఫర్మర్ ఇక్కడ నుండి మార్చాలని లేనిచో విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని పట్టణ అధ్యక్షుడు బోయ రామకృష్ణ హెచ్చరించారు. అలాగే రెండో వార్డులో మసీదు వెనకాల కాలనీలో కూడా తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈకి చెప్పారు.సత్వరమే ఈ సమస్యను పరిష్కరించాలని వార్డు పర్యటనకు వచ్చిన బిజెపి నాయకులకు ప్రజలు విన్నవించారు. బీజేపీ నాయకులు ఫోన్‌లో ఏఈని వివరణ కోరగా సాధ్యమైనంత త్వరగా నాల్గు ఐదు రోజుల్లో సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మధుసూదన్ గౌడ్ , వెంకటేశ్వర్లు,రాజశేఖర్, మోహన్ రావు, శేఖరాచారి, తిక్కయ్య, సంజన్న తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి : మహబూబ్నగర్ డీఎస్పి వెంకటేశ్వర్లు



**మహబూబ్‌నగర్ అర్బన్‌న్యూస్:** చట్టాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మహబూబ్నగర్ డీఎస్పి వెంకటేశ్వర్లు ఉన్నారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో "ప్రజా భద్రత %-% పోలీసు బాధ్యత" కార్యక్రమం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించి విద్యార్థులను మహబూబ్నగర్ పోలీసులు చైతన్య పరిచేందుకు జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని "ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో" "ప్రజా భద్రత %-% పోలీసు బాధ్యత" అనే కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబ్ నగర్ పట్టణ డీఎస్పీ వెంకటేశ్వర్లు విద్యార్థినులతో మమేకమై సుదీర్ఘంగా మాట్లాడారు. స్కూళ్ళు కాలేజీలు గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు. "పోలీసుల ఉనికి ప్రజల భద్రత కోసమేనని చట్టపరంగా జీవించే వారికి భయపడాల్సిన అవసరం లేదనీ వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడం సమాజ అభివృద్ధికి ఆటంకం అని వెల్లడించారు. "రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు అన్నివేళలా పోలీసు రికార్డులో ఉంటారనీ ఇది జీవితాంతం మచ్చ వారికి మాయని మచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని %-% బైండోవర్ తప్పదనీ హెచ్చరించారు. "కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనీ అన్నారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఏజాజుద్దీన్ మాట్లాడుతూ "మహిళల పట్ల గౌరవం తప్పనిసరి %-% వేధింపులపై శిక్షలు తీవ్రంగా ఉంటాయనీ ముఖ్యంగా బాలికలు చదువుకునే వయసులో ప్రేమలు పెళ్ళిళ్ళు అని మోహ వ్యామోహాలకు లోనై చిన్న చిన్న ఆకర్షణలకు గురై విలువైన జీవితాన్ని, భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అన్నారు. మహిళలు విద్యార్థినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షిటీమ్ కొండంత అండగా ఉంటుంది. సమాచారం ఇచ్చి సహాయం పొందాలని కోరారు. సైబర్ మోసాలకు లొంగకండి, ఆశలకు బలి కాకండనీ డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట %-% ఇవి జీవితాలను నాశనం చేస్తాయనీ హెచ్చరించారు. "రోడ్డు భద్రత పాటించాలనీ మద్యం సేవించి వాహనాలు నడప వద్దని యువతను కోరారు. "ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయరాదనీ %-% అక్రమ రేషన్ వ్యాపారాలు కూడా నేరమే అని తెలిపారు. "యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి. వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి మహబూబ్ నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ డి.జానకి సంకల్పాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి భద్రతలు మెరుగుపడతాయని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కౌసర్ జహాన్, 2టౌన్ ఎస్ఐలు సాయి నిర్మల, పోశెట్టి వారి సిబ్బంది విద్యార్థులు అధ్యాపకులు సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి.రాములు, బి.జగదీశ్, బాలరాజు, షి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
1 ఆగష్టు 2025

## కల్వకోల్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్



**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** కల్వకోల్ గ్రామంలో హెల్త్ సిబ్బంది డాక్టర్ నారాయణ రావు ఆధ్వర్యంలో గురువారం హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక రోగులు సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ హెల్త్ క్యాంపైన్లు 106 మందికి బీపీ షుగర్, సిఫిలిస్, టీబీ నిర్ధారణ కోసం చెస్ట్ స్కానింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు సీజన్లో వచ్చే వ్యాధులకు రక్షణగా ఉండే వ్యాక్సిన్లను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. తీవ్రమైన వాంతులు, విరోచనాలు ఉంటే హాస్పిటల్‌కి వెళ్లి చూయించుకోవాలన్నారు. పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తుందని ప్రజలు గమనించాలని కోరారు. సిహెచ్‌ఓ శ్రీనివాసులు, వెంకటమ్మ, హెల్త్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయనిర్మాణానికి 50వేల రూపాయల విరాళం



**వెల్దండ, మేజర్ న్యూస్:** మండల కేంద్ర సమీపంలోని కురుమల కులదెవమైన .బీరప్ప గుడి. ఆలయ నిర్మాణానికి గురువారం బిజెపి నాయకులు. అన్నదానం సంతోష్ 50వేల రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో. చిందం కృష్ణయ్య కురుమ. తంబాలు కురుమ. శ్రీధర్. నమ్ము వెంకటయ్య. కురుమ. నెంట జంగయ్య. కురుమ. రాములు. బడుక రామకృష్ణ. కురుమ. సుధా కుమార్. సుధా. కృష్ణ కురుమ. బీరయ్య. కురుమ. పేట శ్రీశైలం. నమ్ము జంగయ్య. మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని పోమాల,తిమ్మాయపల్లి,పుట్టోనిపల్లితండాలనీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను,పోమాలలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా,ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలకు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఆరోగ్య వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ,ప్రజలకు తగిన సలహా సూచనలు ఇవ్వాలంటూ, మొక్కలను నాటారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్ల నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు రాజేందర్ రెడ్డి, క్రాంతికుమార్, రామకృష్ణ నాయకులు రమేష్ గౌడ్,ప్రేమ్ చంద్,ఆశా వర్కర్లు మంజుల, అంజమ్మ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న భరోసా, భీమా పథకముల దరఖాస్తు చేసుకోండి

**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలోని చేనేత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం సంక్షే మం కొరకు నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకములను ప్రవేశపెట్టడం జరిగిందనీ చేనేత జే డి బాబు తెలిపారు. నేతన్న పోధుపు లో నమోదై న చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులందరూ నేత న్న భరోసా, నేతన్న భద్రత (భీమా) పథకములలో నమోదు కొరకు దరఖాస్తుల ను జిల్లా కార్యాలయములో సమర్పించాలని తెలిపారు. నేతన్న భరోసా పథకములో నమోదైన చేనేత కార్మికులకు సంవత్సరంనకు 18 వెలు, అనుబంధ కార్మికులకు 6వెలు ప్రభుత్వం ద్వారా మంజూరవుతాయని తెలిపారు. నారాయణపేట జిల్లాలోని చేనేత కార్మికులు అనుబంధ కార్మికులందరూ త్వరగా దరఖాస్తులను సమ ర్పించాలని సూచించారు. గత సంవత్సరం నేతన్న భీమా పథకములో నమోదైన చేనేత కార్మికులు దరఖాస్తుల ను సమర్పించవలసిన అవసరం లేదని తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 5 లోగా సమర్పించాలని అని తెలిపారు.

# సరస్వతి నిలయంలో కంత్రి గాళ్ళ వికృత చేష్టలు

- మద్దిగట్ల ప్రాథమిక పాఠశాలలో మందు విందులు
- మద్యం పర్మిట్ రుమును తలపిస్తున్న పాఠశాల
- గ్రామయువతపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు










**పెద్దమందడి మేజర్‌న్యూస్:** చదువుల తల్లి సరస్వతి నిలయంలో కంత్రి గాళ్ళ వికృత చేష్టలతో గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మద్దిగట్ల ప్రాథమికోన్నత పాఠశాల మద్యం ప్రియులకు అడ్డాగా మారింది. పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాత్రి ఆకతాయిలు మద్యం సేవించి ఖాళీ సీసాలు విస్తరాకులు, కింగ్ ఫిషర్ బీర్ల బుధవారం ఉదయం దర్శనం ఇచ్చాయి. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పూర్తికాకుండానే మద్యానికి అలవాటు పడే ప్రమాదం పొంచి ఉంది. గ్రామ యువత భవిష్యత్ తరాలకు మంచి సభ్యత నమస్కారాన్ని నేర్పాల్సిన వారుచెడు మార్గంలో పయనించడంతోపాటు పాఠశాల విద్యార్థుల దృష్టిని కూడా అటువైపు మార్చే అవకాశం లేకపోలేదు. గతంలో ద్వారా పాఠశాల ప్రహరీ నిర్మాణం, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలపై కప్పు, బాత్రూమ్‌నిర్మాణం కోసం పనులు మంజూరు అయినప్పటికీ వారు కాంట్రాక్టర్ కు నిధులు మంజూరు కాకపోవడంతో వారు చేసేది లేక పనులు సగం చేసి అర్ధంతరంగా నిలిపివేశారు. కనీసం పాఠశాలలో విద్యార్థినిలకు బాత్‌రూం లేకపోవడంతో చేసేది లేక ఉపాధ్యాయులు అడ్డంగా చీరలు కట్టి మూత్రశాలగా నెట్టుకొస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ గేటు లేకపోవడంతో రాత్రి వేళ మద్యం ప్రియులు లోపలికి ప్రవేశిస్తున్న మద్యం సేవించి విచ్చల విడిగా మద్యం సీసాలు, విస్తరాకులు ఉదయం దర్శనమిస్తున్నాయి. వీటిని చూసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలనా...? పర్మిట్ రూమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజును వివరణ కోరగా పాఠశాల ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని అన్నారు.వీటిని జాగ్రత్తగా చూసుకునేది గ్రామస్తులదే అన్నారు.వీటిని అరికట్టాలంటే అతి త్వరగా పాఠశాల ప్రహరీ గేటు ఏర్పాటు చేయాలని అన్నారు.

# పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే అడ్డుకుంటాం

## - మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మాగనూర్ మేజర్‌న్యూస్:** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి అక్రమంగా ఇసుక తరలిస్తే అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండలం కేంద్రంలోని పెద్దవాగు నుండి పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రాఘవ కన్స్ట్రక్షన్ సిబ్బంది జేసిబి తో టిప్పర్లు ద్వారా ఇసుకను తవ్వి తరలిస్తే వాగు ఇరువైపులా వందలాది రైతులు పంటల కోసం వేసిన భోర్లు పరిస్థితిలు ఎలా అని ప్రశ్నించారు. దీంతో రాఘవ కన్స్ట్రక్షన్ సిబ్బంది పోలీసులు సమాచారం అందించిడంతో స్థానిక రైతులు ,మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికీ సమాచారం గురువారం అందించారు. దింతో సంఘటన స్థలానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేరుకొని సిబ్బంది అధికారులుతో మాట్లాడారు. ఎత్తిపోతల పథకం నిర్మాణం చేయడానికి అవసరమైనా ఇసుకను అధికారులు నుండి అనుమతులు లేకుండా పెద్దవాగు నుండి తరలించడం ప్రభుత్వం ఖజానాకు భారి గండి పడుతుంది. దింతో ప్రభుత్వం మాగనూర్ మండలంలో గత ప్రభుత్వం పరిపాలనలో దాసర్ దొడ్డి లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నడుపుతున్న మనఇసుక మన వాహనం, అడవిసత్యరం టిఏస్ఎండీ ఇసుకరిచ్‌ల నుండి ఇసుకను రాఘవకన్స్ట్రాక్షన్ తరలించడానికి ఎందుకు జంకుతున్నారు. పెద్దవాగు నుండి ఇసుక తరలించడం వల్ల స్థానిక రైతులు తమ పంటలకు అందించే సాగు నీరు భూగర్భజలాలు అడుగంటి పోయి ఇబ్బంది పడే అవకాశం ఉంది. గతములో మాగునూరు నుండి ప్రవహించే పెద్దవాగులో ముడుచోట్లా భూగర్భ జలాలు నింపేందుకు (సర్బైస్ డైక్)ను పెద్దలు ఏర్పాటు చేసుకున్నారు. ఇలా ఇసుక రవాణా చేయడం వల్ల సాగునీరు, తాగునీరు కొరత ఏర్పడుతుంది అని అన్నారు. ఇప్పటికైనా సంబందించిన అధికారులు స్పందించి మాగనూరు వాగు నుండి ఇసుక రవాణా అరికట్టలని, అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల నుండి ఇసుకను నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల నిర్మాణం చేయడానికి ఇసుకను ఇసుకరిచ్‌లనుండి తరలించాలని సూచించారు, రైతులు సాగు నీరు అందించి అభివృద్ధి వైపు నడపాలని కోరారు. పెద్ద వాగు నుండి ఇసుకను ఎట్టి పరిస్థిలో స్థానిక రైతులు అనుమతులు ఇవ్వకుండా ఉన్నారు, రైతులు గోడు పట్టించుకోకుండా రైతులుకు విడ్డురంగా ఎందుకు నడుచుకుంటారు అని అధికారులపైమండిపడ్డారు. ప్రభుత్వం అనుమతులకు విరుద్ధంగా ఇసుకను ఎందుకు రవాణా చేస్తున్నారు అని మాజీ అని నిలదీశారు. దింతో రాఘవ కన్స్ట్రక్షన్ సిబ్బంది ఇసుక రవాణా నిలిపి వేస్తామని అని అన్నారు. అనంతరం ఉమ్మడి మాగనూర్ కృష్ణ మండలంలోని ప్రవహించే సంఘం బండ రిజ్వాయర్‌లో లెవల్, హై లెవల్ కెనాల్‌ను సందర్శించి కాల్వాలో పేరుకోపోయినా పిచ్చి మొక్కలు, ఒండ్రు మట్టిని తొలగించి రైతులకు సకాలములో సాగు నీరు అందించాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి వెంట సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసిలు ఎల్లరెడ్డి, సుదర్శన్ గౌడ్,మాజీ సర్పంచ్ నర్సింహులు, పల్లె మారెప్ప,డిజిల్ సాబెన్న, అశోక్ గౌడ్, మల్లారెడ్డి, ఈశ్వర్ యదవ్, ఈడ్గి అశోక్ గౌడ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సు




**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పులిమామిడి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవి ఇతర లైంగిక సంక్రమణ వ్యాధుల నివారణ గురించి గ్రామస్తులలో అవగాహన పెంచడానికి న్యాయవాద సున్నితత్వ సమావేశం గురువారం సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ కార్తీక్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించినారు వారు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ హెపటైటిస్ బి మరియు సి, సిఫిలిస్ మరియు టిబి గురించి వివరించడంతోపాటు హెచ్ఐవి చట్టం 2017 గురించి సమాచారాన్ని అవగాహన కల్పించారు. జిల్లాలో తాము చేస్తున్న కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలను పెంచడం మరియు సంపూర్ణ సురక్ష కేంద్రంలో పాజిటివ్ కేసులను వెంటనే నమోదు చేయడంపై పి హెచ్ సి వైద్య అధికారి డాక్టర్ సాయిరాం, దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సూర్యప్రకాశ్ రెడ్డి, ఐసిటిసి కౌన్సిలర్ సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, డిఆర్పి నోవా, పిఎంటిఐ ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు సంపూర్ణ సురక్ష కేంద్రం ఔట్రిచ్ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరంలో 24 మందికి కంటి ఆపరేషన్లు

- 68 మందికి కంటి పరీక్షలు
- ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ



**నాగర్‌కర్నూల్ రురల్ మెజర్‌న్యూస్:** జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరం లో 24 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 68 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో అవసరమైన వారికి అత్యవసరం ఉన్నటువంటి క్యాట్రాక్ట్ గుర్తించిన 24 మందికి ప్రత్యేక అంబులెన్స్‌లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. లైన్స్ క్లబ్ ఆఫ్ నాగర్‌కర్నూల్ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ నరేందర్ రెడ్డి రోగులకు సహకరించి పండ్లు, బిస్కెట్లునీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్ శ్రీనివాసులు, ప్రేమ్ కుమార్ రెడ్డి లయన్ తేప్ప శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య సిబ్బంది వివిధ గ్రామాల రోగులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకోండి

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన బాల బాలికల నుండి 2025 – 26 విద్యా సంవత్సరానకు హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేట్, రామంతాపూర్‌ల యందు 1వ, తరగతిలో (డే స్కాలర్) ప్రవేశముల కొరకు దరఖాస్తులు కోరుచున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దరఖాస్తులను ఆగస్టు 8లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, రూం నంబర్ 123, మొదటి అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, పాలకొండ, మహబూబ్‌నగర్ నందు పూర్తిచేసిన దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలిపారు. దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉచితముగా పొందవచ్చని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 12 న లాటరీ పద్ధతి ద్వారా (6)గురిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి ఎంపికకు పంపనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేయు బాలబాలికలు తేదీ.01.06.2018 నుండి 31.05.2019 మధ్య కాలంలో జన్మించిన వారు అర్హులని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ. 1,50,000,పట్టణ ప్రాంతం వారికి 2 లక్షల రూల లోపు ఉండాలని తెలిపారు. కుల, నివాస, ఆదాయ, ధృవీకరణ పత్రములు తహసీల్దార్ / మీసేవ ద్వారా పొందిన వాటిని జిరాక్సు ప్రతులను దరఖాస్తునకు జతపరచి సమర్పించాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## కృష్ణవేణి స్కూల్ బస్సులను ఆకస్మిక తనిఖీ చేసిన జోగులాంబ జిల్లా ఆర్టిఏ అధికారులు




**ఐజ మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా గద్వాల జిల్లాలో ఆర్టిఏ అధికారులు సుడిగాలి పర్యటన చేస్తూ ప్రవేట్ స్కూల్ బస్సులను ఆపి తనిఖీలు చేస్తున్నారు. అందులో భాగంగానే నిన్న ఐజ మండల పరిధిలో కృష్ణవేణి పాఠశాలలో నీ బస్సులను తనిఖీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేయడమే కాక యాజమాన్యం పైన చర్యలు తీసుకుంటామని అని చెప్పిన ఆర్టీఏ అధికారులు. పలు సూచనలు చేశారు స్కూల్ బస్సులు కండిషన్ లేకున్నా, ఫిట్నెస్ లేకుండా మరియు పర్మిషన్ లేకున్నా డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా రోడ్లపైకి అట్టి వాహనాలు వస్తే అలాగే స్కూల్ బస్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేదే లేదన్నారు గద్వాల జిల్లా ఆర్టిఏ అధికారులు. అలాగే ఈ కృష్ణవేణి ప్రైవేట్ స్కూల్ బస్సుల తనిఖీలలో భాగంగా బస్సుల యొక్క ఫిట్నెస్, పర్మిషన్ డ్రైవర్లకు సంబంధించిన లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఆర్టిఏ అధికారులు రాములు ఈ సందర్భంగా తెలిపారు.

# రైతన్న... సాగు బాట

- జోరందుకున్న వరినాట్లు
- ఇప్పటికే సగానికి పైగా పూర్తి
- కూలీలు దొరకక రైతన్న ఇక్కట్లు
- వెదజల్లే పద్ధతి మేలు అంటున్న అధికారులు



**కోడేరు, మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసినభారీ వర్షాలకు చెరువులు, కుంటల్లోకి భారీగా వర్షపు నీరు చేరింది. భూగర్భ జలమట్టాలు పెరిగి రైతులు వరి నాట్లు వేయడంలో నిమగ్నమయ్యారు. సమీపంలో గల జొన్నల బొగుడ రిజర్వాయర్ కు భారీగా నీరు చేరి నీటిమట్టం పెరగడంతో కాలువలు నిండుగా పారుతుండడంతో రైతులు సాగు సంబరంలో మునిగిపోయారు. చెరువులు, కుంటలు, కేఎల్ఐ కాలువల కింద ఆయకట్టు ఆధారంగా చేసుకొని సాగు చేస్తున్న వరినాట్లు వేయడానికి రైతులు పంట పొలాలను సిద్ధం చేస్తుండడంతో పాటు మరికొన్నిచోట్ల వరినాట్లు జోరుఅందుకున్నాయి. ఈ వానాకాలం మండలంలోని పలు గ్రామాల్లో వరినాట్ల సాగు విస్తృతంగా పెరిగిపోవడంతో రైతులకు కూలీలు దొరకక ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. మండలంలో పలుచోట్ల ఒకేసారి వరి నాట్లు వేస్తుండడంతో కూలీల కొరత ఏర్పడిందని పలువురు రైతులు వాపోతున్నారు. వరి నాట్లు వేసే కూలీలకు డిమాండ్ పెరగడంతో మండలంలోని కూలీలు వేరే మండలాలకు అధిక రేట్లకు నాట్లు వేసేందుకు వెళుతుండడంతో స్థానికంగా కూలీలకు అధిక రెట్లు చెల్లించలేకపోతున్నామని దీంతో రైతులకు భారీగా ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూలీల రేట్లు అన్ని



మండలాల్లోనూ ఒకేరేట్లు కల్పించినట్లయితే కూలీల కొరత ఉండదని పలువురు రైతులు అంటున్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం కూలీల రేట్లు కూడా పెరిగిపోయాయని రైతులు తెలుపుతున్నారు. నాట్లు వేసే వారికి గతంలో 500 నుంచి 600 కు ఉండేది అయితే ఇప్పుడు సుమారు 800 నుంచి 1000 దాకా స్థానికంగా ఉన్న కూలీలు డిమాండ్ చేస్తున్నారు అని దీంతో కూలీలకే అధికవ్యయం చెల్లించాల్సి వస్తుందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కూలి రేట్లను అదుపు చేయాలి



మండలంలో కూలీలకు చెల్లించే రేట్లను అదుపు చేస్తే రైతులకు మేలు జరుగుతుంది కూలీ రేట్లు అధికంగా ఉండడంతో పేద రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ గ్రామాన రైతు కమిటీలు ఏర్పాటు చేసి కూలీల రేట్లు నియంత్రణ చేయాలి. అదేవిధంగా రైతులు పండించిన పంటకు రేట్లు పెంచి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి. పండించిన పంటకు అధిక రేటు లేకపోవడంతో కూలీలకు మరియు ఎరువులకు అధికవ్యయం చెల్లించడంతో రైతు భారీగా నష్టపోతున్నాడు. అలాగే స్థానికంగా ఉండే కూలీలు ఇతర మండలాలకు తరలి వెళ్లకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.

**– పి రవి, సిపిఎం మండల కార్యదర్శి. కోడేరు.**

### ఆధునిక వ్యవసాయమే మేలు



రైతులు సాంప్రదాయ వ్యవసాయానికి స్వస్తిపలికి ఆధునిక వ్యవసాయంపై దృష్టి పెట్టాలి. నాట్లు వేసే విధానానికి బదులుగా వెదజల్లే విధానం ద్వారా కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పంట దిగుబడి సైతం పెరుగుతుంది. రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడానికి మా వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉన్నారు. వారి సేవలను వినియోగించుకోవాలి.

**– నాగజ్యోతి, కోడేరు మండల వ్యవసాయ అధికారిని**

## నూతన రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు మంజూరైన కార్డుల పంపిణీ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత పొందిన ప్రతి కుటుంబాలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను అందజేస్తుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం పేదల నిర్లక్ష్యం చేసిందని ఒక్కరేషన్ కార్డు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. మన తెలంగాణ నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వము అని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచే ఉద్దేశంతో రేషన్ కార్డులను పంపిణీ చేస్తోంది. అర్హులెవ్వరూ మిగలకుండా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.కార్డులు పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. "ఇప్పటివరకు రేషన్ కార్డు లేక సకాలంలో నిత్యావసరాలు పొందలేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడు నూతన కార్డుతో ప్రభుత్వ



పథకాలన్నీ అందుబాటులోకి వచ్చాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంత రెడ్డి, %ు ాాాు% చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డ మాజీ జెడ్పిటిసి ప్రతాపరెడ్డి ఎమ్మార్వో ప్రమీల, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ గ్రామాల రేషన్ కార్డుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని ప్రాజెక్టుకు రోజు రోజుకు భారీగా వస్తున్న కృష్ణమ్మ

- ఇన్ఫ్లో లక్ష 82 వేల క్యూసెక్కుల ప్రవాహం
- ప్రాజెక్టు నుంచి దిగువకు 20 గేట్లు ఎత్తి లక్ష 53 వేల, క్యూసెక్కుల నీటి విడుదల



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి అతి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది అంతే మొత్తంలో కూడా దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.ఎగువ మహారాష్ట్ర రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణ పరివాహక నదులకు భారీగా వరద ఆల్మట్టి డ్యామ్ దిగువ లక్ష 82, వేల,783 క్యూసెక్కుల వరద దిగువ నారాయణ పూర్ డ్యామ్ కు, అక్కడి నుండి జూరాలకు భారీ వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 7,409 టీఎంసీలుగా ఉన్నది. స్పిల్ వే గేట్ల ద్వారా 20 గేట్లు ఎత్తి 1,53,239 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. అలాగే ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కోసం 25,669 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 43 క్యూసెక్కుల నీరు నెట్టెంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని బీమా లెఫ్ట్ 2 ద్వారా 273 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 1184 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,82,575, క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
1 ఆగస్టు 2025

## మైనర్ బాలిక అత్యాచారం కేసులో రిమాండ్ కి తరలింపు

**- బాధితురాలు, నిందితులు అంత తొమ్మిది ఏళ్లలోపు వారే**

**- తల్లిదండ్రుల తప్పిదాలే కారణాలు..!**




**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలో సంచలం సృష్టించిన మైనర్ బాలిక అత్యాచారం కేసులో మైనర్ బాలురాలను గురువారం పోలీసులు జూవైనల్ కోర్టు లో రిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితురాలు ఏడేళ్ల చిన్నారి కాగా అఘాయిత్యానికి పాల్పడిన వారందరూ కేవలం పదేళ్లలోపు వారే కావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఐదుగురు సంఘటనలో పాల్పంచుకోగా ఒకరు మాత్రం పదహారేళ్ళ వయసు వాడు ఉన్నట్లు తెలిసింది. సంఘటన జరిగిన తీరు అందరినీ కలచివేస్తుంది. బాలిక సొంత అన్న ఆడుకునేందుకు బయటికి తీసుకెళ్లగా అక్కడే ఆడుకుంటున్న మరో నలుగురితో కలసి అమ్మానాన్న ఆట ఆడుకుందామని చెప్పి ఒకరి తరువాత ఒకరు అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం. పిల్లలంతా ఒకే వర్గానికి చెందినవారు కావడంతో పాటు వారందరిదీ చాలా బీద కుటుంబాలు కావడం విశేషం. పోలీసుల విచారణలో తమకేమి తెలియదని తమ ఇళ్లలో రోజు తల్లిదండ్రులు తాము పడుకున్నా మానుకుని వారు చేసే పని చూసి తము అదే ఆట ఆడుకున్నట్లు చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. తన సొంత చెల్లెలి పై ఇలాంటి పనులు చేయరాదని తెలియని పరిస్థిలో ఆ బాలుడు కూడా ఇలాంటి అఘాత్యానికి పాల్పడినట్లు తెలుస్తుంది. ఇండ్లలో తల్లిదండ్రులు యాంత్రిక జీవితాలు కాకుండా బంధాల గురించి చిన్నప్పటి నుంచే తమ పిల్లలకు నేర్పిస్తే ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా ఉంటాయి. తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి, సి ఐ కమలాకర్ : సమాజంలో ఇలాంటి సంఘటలు జరగకుండా ఉండడానికి తల్లిదండ్రులు పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల ముందు అసభ్య కరమైన పనులు చేయరాదు. వారికి సమాజంలో మంచి చెడు నేర్పించాలి. నిత్యం గొడవలు పడరాదు పిల్లలను తప్పకుండా చదివించాలి. అప్పుడే వారికి మంచి చెడు అనే విషయాలు తెలుస్తాయి.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## పోలీసు, రెవిన్యూ అధికారులు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెవిన్యూ పోలీసు అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అందులో బాగంగా నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంత గా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమాన తలను అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించవ లసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడి పించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురా వడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌరహక్కుల దినం నిర్వహిం చడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుం దన్నారు.కులం పేరుతో ఎవ రినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరాని తనం నేరమన్నారు. కులమ తాల్లో తేడా లేకుండా అంద రూ కలిసికట్టుగా ఐకమ త్య%శీ%గా ఉండాలని అధికా రులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న ఏఎస్సై, రాంరెడ్డిని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ



**వనపర్తిక్రైమ్ మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు శాఖలో దాదాపు 35 సంవత్సరాల పాటు సేవాలందించి వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఈ రోజు పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ ఆర్, రాంరెడ్డి దంపతులను గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించి ఏఎస్సై పోలీసుశాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఎదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందిం చడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి,జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, కొత్తకోట సీఐ, రాంబాబు, రిజర్ ఇన్స్పెక్టర్లు, అప్పల నాయుడు, శ్రీనివాస్, పెద్దమందడి ఎస్సై, శివకుమార్, వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హామీలను అమలు చేయని కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం వస్తే తరిమి కొట్టండి : జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వార్డు పర్యటనలలో భాగంగా ఐదో వార్డు వశ్యానాయక్, ముందరి తండాలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వార్డు పర్యటన చేయడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు ప్రజలతో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు క్రిమి కీటకాలతో సీజనల్ వ్యాధితో బాధపడుతున్నారని,సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రవాణా వ్యవస్థ దుర్భరంగా ఉందని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సరైన రోడ్డు వ్యవస్థను బాగు చేసి ప్రజలను ఇబ్బందుల నుండి కాపాడాలని పేర్కొన్నారు. తండాలోని మెగావత్ హేమ్లు, శారద మెగావత్ కుటుంబాలు మరియు అనేకమంది రేకులు పెంకుల ఇంటిలో నివసిస్తున్నారని ఇందిరమ్మ ఇళ్లకు వారు అర్హులైన కానీ ఇల్లు అందడం లేదని, ప్రమాదంలో రెండు కాళ్ళను కోల్పోయి ఆరేళ్లుగా పూర్తిగా అంగవైకల్యం చెందిన పీర్య నాయక్ పింఛన్ రావడం లేదని, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న దినేష్ కి అండగా ఉంటూ మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని ఫోన్ ద్వారా అధికారులకు తెలియజేయడం జరిగింది, అంగన్వాడి సెంటర్ సందర్శించి విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందా లేదని తెలుసుకోవడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్క హామీ కూడా అమలు చేయక పూర్తిగా వైఫల్యం చెందారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తండాలకు ప్రత్యేక నిధులతో తండాల అభివృద్ధికి పాటుపడుతున్నారని రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లో వార్డు ప్రజలంతా బిజెపికి మద్దతుగా ఉండి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తండాను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సీతారాములు జిల్లా అధికార ప్రతినిధి %ు% జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం సురేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి సూగురు రాములు, నవీన్ కుమార్, రాయన్న సాగర్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు రాజు,ఉందే కోటి అంజి, శ్రీకాంత్, చందు వార్డు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ర్యాగింగ్‌కు పాల్పడితే 6 నెలల జైలు**

**- గల్ సర్వీస్ కార్యదర్శి వింధ్య నాయక్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ర్యాగింగ్ కు పాల్పడితే 6 నెలల జైలు శిక్ష పడుతుందని లీగల్ సర్వీసెస్ కార్యదర్శి సీనియర్ జడ్జి వింద్యానాయక్ తెలిపారు. గురువారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసె స్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివా సులు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ అధ్యక్షతన నారాయణపేట జిల్లా కేంద్రం లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ ముప్పు నివారణ గూర్చి ఆవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి న్యాయమూర్తి మాట్లాడుతూ ర్యాగింగ్ ముప్పు నివారణ గురించి విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహనా కల్పించారు. ర్యాగింగ్ చేసిన లేదా చేసేవారికి సహకరించిన ఇద్ద రికి సమాన శిక్ష ఉంటుంది అన్ని తెలిపారు. ర్యాగింగ్ అనగా కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థులకు మనస్థాపం కలి గించే రీతిలో ప్రవర్తించడం. బాల్య వివాహాలు, మానసి కంగా, శారీరకంగా మాటలతో హింసించడం, విద్యార్థినీ, విద్యార్థులను పీడించడం, కలవర పెట్టడం, అవమాన పరచడం వంటివి నేరంగా పరిగణించి ఆరునెలల జైలు శిక్ష లేదా వేయి రూపాయల జరిమానా విధించవచ్చు ననిఅన్నారు. ర్యాగింగ్ కారణంగా ఆపదలో ఉన్న విద్యార్థులకు సహాయం చేయడానికి భారత దేశం యొక్క నేషనల్ యాం టీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ జూన్ 2009లో పని చేయడం ప్రారంభించిందన్నారు.. టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ (1800- 180-5522)కి సంప్రదించాలి అని తెలిపారు. విద్యార్థులు చిన్న చిన్న గొడవలకు



దూరంగా ఉండాలి అన్నారు. దాడి చేయడం, నేర పూరితమైన శక్తిని ప్రదర్శించి తోటి విద్యా ర్థులను భయపెట్టడం మొద లగునవి ర్యాగింగ్గా భావించ వచ్చునని చట్టపరంగా కఠినం గా శిక్షార్హులు పైగా గవర్నమెం ట్ ఉద్యోగాలకు ఆనర్హులు అన్నారు. సైబెర్ నేరాలు, హెల్ప్ లైన్ల, టోల్ ఫ్రీ నంబర్స్ తదితర అంశాల పై విద్యార్థు లకు వివరించారు. న్యాయ వ్యవస్థలో ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు లీగల్ డిఫెన్స్ సిస్టం ఉందని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవ త్సరాల ఆదాయం కలిగిన బీసీలకు ఉచిత న్యాయ సేవలు అందుతాయన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్స్ లక్ష్మిపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ నాగేశ్వరి, బార్ అససియేషన్ ఉపాధ్యక్షుడు సీనియర్ న్యాయవాది నందు నామాజీ అడ్వకేట్ క్రాంతి, కళాశాల ప్రిన్సిపాల్స్, జగదీశ్వర్, ఉపాధ్యాయులు, ఆంజనేయులు పోలీస్ అధికారి పారాలీగల్ వాలంటీర్స్ హాజమ్మ, బాలరాజు నర్సిములు, మరియు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ కుచ్ కుల దామోదర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలో గురువారం ఉదయం ఇటీవల అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ నాయకుడు విశ్రాంత ఉపాధ్యాయుడు కొమ్ము పర్వతాలును ఎమ్మెల్సీ కుచ్ కుల దామోదర్ రెడ్డి పరామర్శించారు. పర్వతాలు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ బండ పర్వతాలు సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి మాజీ సర్పంచ్ గౌడ్ పల్లి సూర్య బాల గౌడ్ తెలకపల్లి టౌన్ అధ్యక్షులు మీరే శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ ఆనంద్ వాటర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఏఎస్ఐకి పదవి విరమణ వీడ్కోలు



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చింతల నారాయణకు గురువారం ఉద్యోగవిరమణ సందర్భంగా మండలవ్యాప్తంగా అధికారులు అనధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఏఎస్ఐ సేవలను కొనియాడారు. డీఎస్పీ శ్రీనివాస్‌లు తెలకపల్లి ఎస్సై నరేష్, నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్, పార్టీల నాయకులు, సిబ్బంది, టీయూడబ్ల్యూజే(ఐజేయు) తెలకపల్లి మండల అధ్యక్షుడు చింత కృష్ణయ్య, కమిటీ సభ్యులు భరత్ కుమార్, రమేష్, వెంకటయ్య రఘు సాంబ శివుడు కృష్ణయ్య, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు : ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** వీపనగండ్ల మండలం పులగర్ చెర్ల గ్రామంలో గ్రామ రైతు సంఘం మహిళా సంఘాల సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలను వీపనగండ్ల మండలం పులగర్ చెర్ల గ్రామంలో మహిళా సమాఖ్య భవనంలో సీసీ కెమెరాలను వనపర్తి ఎస్పీ, రావుల గిరిధర్ ఐపీఎస్. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వీపనగండ్ల ఎస్సై, రాణి, సీసీఎస్ ఎస్సై, మంజునాథ్ రెడ్డి ఇప్పుడు గ్రామ రైతు కమిటీ సంఘం, మహిళా సంఘం నాయకులు, మహిళలు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి : ప్రిన్సిపాల్ డా మధుసూదన్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** గురువారం టీవీఎస్ ఎన్ఆర్ కిరణ్ ఐసీఐసీఐ బ్యాంక్ కోసం రిలేషన్షిప్ మేనేజర్ కోసం పియులో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్లేస్మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించి, విద్యార్థులు వీలైనన్ని ఎక్కువ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని అన్నారు. కమ్యూనికేషన్, విషయ పరిజ్ఞానంతో వారిని మెరుగుపరచాలని, యువత నైపుణ్యాలు పెంపొందించుకో వాలని ప్రోత్సహించారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించినందుకు టివి ఎస్ కిరణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ కె రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఎం కామ్ మరియు ఎం సీ ఏ నుండి 60 మందికి పైగా విద్యార్థులు డ్రైవ్‌కు హాజరయ్యారని, విద్యార్థులకు టెక్నికల్ ఇంటర్వ్యూ యొక్క వీడియో కాల్ అందుతుందని, ఆ తర్వాత తాత్కాలిక ఆఫర్ లెటర్ అందించబడుతుందని అన్నారు. డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ ప్లేస్మెంట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## గొంగళ్ల వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని కె.ఎస్. ఫంక్షన్ హాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్న కుమార్తె గొంగళ్ల వివాహ మహోత్సవ వేడుకకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవితకు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు ముఖ్య నాయకులు ఆయా మండలాల అధ్యక్షులు,గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రేమ్ చంద్ జీవితం అందరికీ ఆదర్శం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** హిందీ జాతీయ కవి ప్రేమ చంద్ జయంతి సందర్భంగా శ్రీ సాయిస్కూల్‌లో వారి చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలువేసి నివాళులు అర్పించారు. పాఠశాల అధ్య క్షులు శేషమ్మ మాట్లాడుతూ విద్యార్థులు మరియు ప్రతి ఒక్కరూ ఆదర్శం తీసుకోవా ల్సిన గొప్ప వ్యక్తి ప్రేమ చంద్ అని అన్నారు. వీరు బాల్యం నుంచే అనేక బాధలు,కష్టాలు అనుభవించి జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగారు అని తెలి పారు.పాఠశాలలో చదువుకొ నే రోజుల్లో తోటి విద్యార్థులకు చదువు చెపుతూ ఉన్నత విద్య ను అభ్యసించి. ఉద్యో గం చేస్తూ అనేక డిగ్రీలు పొందారు అని అన్నారు. సమాజంలోని పేదరికం, సామాజిక అసమానతలు, వంటి అంశా లపై రచనలు చేసి అనేక మార్పులు తీసుకొని వచ్చారు అని, దేశ స్వాతంత్ర్యం ఉద్య మంలో పాల్గొని అనేక సార్లు జైలుకు వెళ్లారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ బాలప్ప, అమీనా, హెచ్.నర్సింహా, మనీలా, రాజశ్రీ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

### దొంగతనాలు జరగకుండా గస్తీ పెంచాలి డిఎస్పి సాయిరెడ్డి వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దొంగతనాలు జరగకుండా గస్తీ పెంచాలని డిఎస్పి సాయిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో రికార్డులను, కేసు ఫైల్స్ ను పరిశీలించారు, పాత నేరస్తులను రాత్రి సమయంలో తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు, పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు, సైబర్ నేరాల పట్ల, సీసీ కెమెరాలు పెట్టుకోవడం వలన ఉపయోగాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటూ విధుల పట్ల ఏకాగ్రతతో పనిచేయలన్నారు, ఈ కార్యక్రమంలో సిఐ కల్వకుర్తి నాగార్జున, ఎస్సై మాధవ రెడ్డి, ఏఎస్ఐలు హనుమంత్ రెడ్డి, శ్రీనివాసులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

### వనపర్తి పట్టణంలో నూతన కుట్టు మిషన్స్ షోరూం ప్రారంభించిన మాజీ మంత్రి



**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణంలో ఆంధ్రాబ్యాంక్ పక్కన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బంగాలే రఘు, బంగాలే హరీష్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి బాలాజీ కుట్టు మిషన్స్ షోరూమ్ ప్రారంభించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బంగాలే రఘుకు శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి వెంట నందిమల్ల అశోక్, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, నవీన్, తోట శీను తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ద ఉత్సవాలకు ముఖ్యమంత్రి గవర్నర్‌లనీ పిలవాలని వినతి



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవాయిలను ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి పాఠశాల శతాబ్ది ఉత్సావాల కమిటీ వినతి పత్రం అందజేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో బాదేపల్లి హై స్కూల్ శతాబ్ది ఉత్సవాల కమిటీ ఆయన ను కలసి సమీక్ష జరిపారు. సమీక్షలో నవంబర్ 27 28 29 తేదీల్లో నిర్వహించే మూడు రోజుల ఉత్సవాలను అట్టహాసంగా జరుపుకుందామన్నారు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి, గవర్నర్లను ఆహ్వానిద్దామని అందుకు ఆగస్టు రెండో వారంలో వారిని కలుసుకుందా మన్నారు. అదేవిధంగా నవంబర్ 28న మ్యూజికల్ నైట్ పెద్ద ఎత్తున నిర్వహిద్దామన్నారు. ఉత్సవాలు నియోజకవర్గ చరిత్రలో నిలిచేట్లుగా జరుపుకుందామని వివరించారు. ఈ సందర్భంగా హైస్కూల్ కు కావలసిన మౌలిక సదుపాయాలపై ఉత్సవ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ఆయనకు వివరించారు. 1000 మందికి పైగా విద్యార్థులు పాఠశాలలో ఉన్నందున టాయిలెట్ కాంప్లెక్స్ బాలురు బాలికలకు వేరువేరుగా నిర్మించాల్సిన అవసరం ఉందని అదేవిధంగా డైనింగ్ హాల్, హైమాస్ట్ లైట్లు 8 అదనపు గదుల నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అత్యవసరంగా టాయిలెట్ కాంప్లెక్స్ డైనింగ్ హాల్ నిర్మాణాల కోసం నిదుల కేటాయింపు కృషి చేస్తానని వెల్లడించారు. మిగిలిన వసతులకు సంబంధించి ముఖ్యమంత్రితో మంజూరు చేయించుకుందామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవిశంకర్ ఎంఈఓ మంజులాదేవి ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ది బాలకృష్ణ సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, వెంకటేష్ టైటాస్, సత్యం, కంచుకోట ఆనంద్, శ్రీను సంతోష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల గడువు పెంపు ప్రిన్సిపల్ భగవేని నరసింహులు




**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల గడువు పెంచినట్లు కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగవేని నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో రెండవ విడత అడ్మిషన్ల గడువును ఈనెల 20 వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు, అదేవిధంగా ఇంటర్ డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులు కూడా మళ్లీ ప్రవేశం పొందేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

### లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేశారు. 10 సంవత్సరాల తరువాత రేషన్ కార్డులు పంచిన ఘనత కాంగ్రెస్ పభుత్వానికి దక్కుతుంది అని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డిఅన్నారు .మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గొల్ల శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, రాజి రెడ్డి, డీలర్ నర్సింహా, చికెన్ సతి, భ్రమయ్య చారి, ఉపరి దేవేంద్రం, జూరాల రాములు, రవి, దేవేందర్, కురుమూర్తి, శివ శంకర్, రామ స్వామి, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలు దరఖాస్తు చేసుకోండి-చివరి తేదీ ఆగస్టు 13

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ బీఏ బీకాం బీఎస్సీ కోర్సులలో 2025 -26 విద్యాసంవత్సరానికి ప్రవేశ ప్రకటనను అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గురువారం విడుదల చేశారు . డిగ్రీలో కొత్తగా అడ్మిషన్ పొందాలని ఉన్నటువంటి విద్యార్థులకు విద్యను అభ్యసించడానికి మంచి అవకాశం గా భావిస్తూ ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, ఐటిఐ ,ఒకేషనల్ కోర్సులు మరియు 10o2 కోర్సులు పాసైన విద్యార్థులు అడ్మిషన్ పొందడానికి అర్హులుగా ఉన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉన్నతమైన చదువులు చదవడానికి అదే విధంగా ఎవరైతే ప్రభుత్వ రంగంలోనూ మరియు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాలు చేస్తున్నటువంటి వ్యక్తులు కూడా దూరవిద్య ద్వారా డిగ్రీ చదవడానికి అవకాశం కల్పించింది కావున అర్హత గల విద్యార్థులు పదోన్నతులు పొందాలని ఉన్నటువంటి వారికి యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ చేయడానికి మంచి అవకాశం ఉన్నది .ఇంటర్మీడియట్ తో పాటు సమానమైన అర్హతలు గల విద్యార్థులు డిగ్రీలో చేరడానికి ఆన్లైన్లో దరఖాస్తులు అప్లై చేసి దరఖాస్తు తో పాటు ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పాసైన సర్టిఫికెట్లు అదేవిధంగా కులము, ఆధార్ కార్డు ధ్రువపత్రమును, ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో దరఖాస్తులు సబ్మిట్ చేయవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి రాజేంద్ర ప్రసాద్ మరియు సమన్వయకర్త డాక్టర్ చింతల కిషోర్ కుమార్ తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి




**కృష్ణ మేజర్ న్యూస్ :** పేకాట ఆడుతున్న స్థావరంపై స్థానిక పోలీసులు దాడి చేసిన ఘటన గురువారం మండల పరిధిలోని గుర్జాల్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుర్జాల్ గ్రామ శివారు రైల్వే స్టేషన్ సమీపంలో మధ్యాహ్నం 3 గంటల సమయంలో శరణప్ప అనే వ్యక్తి వ్యవసాయ పొలంల్లో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించామన్నారు. దీంతో పేకాట ఆడుతున్న రాజు,పస్పుల నర్సింగ్, ఎండీ యునేష్,ఎండీ రియాజ్ అనే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.30 ,550 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. అనంతరం ఆ నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీద్ హెచ్చరించారు.

## రెండు బైక్ లు ఢీకొని వ్యక్తి మృతి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రెండు బైకుల ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కల్వకుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ హనుమంత్ రెడ్డి తెలిపిన వివరాలు కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు గ్రామ సమీపంలో గురువారం తెల్లవారుజామున అదే గ్రామానికి చెందిన బాలయ్య అనే వ్యక్తి 65, అదే గ్రామం నుంచి వస్తున్న శంకరయ్య అనే వ్యక్తి బైక్ ఎదురెదురుగా ఢీకొనడంతో శంకరయ్య అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఏఎస్ఐ హనుమంత్ రెడ్డి తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కల్వకుర్తి హాస్పిటల్ తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ హనుమంత్ రెడ్డి తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు.

## 2,3 తేదీల్లో సిఐటియు జిల్లా శిక్షణ తరగతులు

**పాలమూరు మేజర్ న్యూస్:** సిఐటియు మహబూబ్నగర్ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు ఈనెల 2,3 తేదీల్లో జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్లో నిర్వహిస్తున్నా మని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్యమ చరిత్ర ను బోధిస్తారని సిఐటియు అనుబంధ యూనియన్లు, సంఘటిత అసంఘటితరంగా కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పారిశుధ్యం పై దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**
**- మిడ్జిల్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్**
**- కె.జి.బి.వి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, తహాశీల్దార్ కార్యాలయం, పి.హెచ్.సిలను తనిఖీ చేసిన కలెక్టర్**





**మహబూబ్‌నగర్ (మిడ్జిల్) మేజర్‌న్యూస్:** మిడ్జిల్ మండలంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం విస్తృతంగా పర్యటించారు. మండలంలో కె.జి.బి.వి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, తహాశీల్దార్ కార్యాలయం, పి. హెచ్.సిలను కలెక్టర్ తనిఖీ చేశారు. మిడ్జిల్ గ్రామంలో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని, గ్రామంలో ఓపెన్ ప్లాట్ లలో చెత్త,డ్రైన్లు పరిశుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్థులకు పారిశుధ్యం, పరిశుభ్రత పై అవగాహన కలిగించాలని సూచించారు. కె.జి.బి.వి.తనిఖీ చేసిన కలెక్టర్ డ్రైనేజీ పైపులైన్,అదనపు తరగతి గదులకు ప్రతిపాదనలు సమర్పించాలి. కె.జి.బి.వి సందర్శించారు. కె.జి.బి.వి.లో డ్రెయినేజి నీరు పోయేందుకు వీలు లేక అక్కడే నిలిచి ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. వ్యర్థ పు నీరు గ్రామ నక్షా బాట సర్వే ద్వారా గుర్తించి పైపు లైను వేయుటకు ప్రతిపాదనలు రూపొందించి పంపాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.కె.జి.బి.వి ఇంటర్మీడియట్ కు అఫ్ గ్రేడ్ అయినందున పైన అదనపు తరగతి గదులు, డార్మిటరీ నిర్మాణం చేయుటకు అంచనాలతో ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. కె.జి.బి.వి కాంపౌండ్ లో లైటింగ్ ఏర్పాటు చేయమని ఆదేశించినప్పటికి ఎందుకు ఏర్పాటు చేయలేదని కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్నం భోజనం కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన కలెక్టర్ మిడ్జిల్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. గ్రామంలో40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 11 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు పూర్తి అయినట్లు వివరించారు. బేస్మెంట్ వరకు పూర్తి అయిన 9 ఇండ్లకు బిల్లులు వచ్చినట్లు తెలిపారు. 21 ఇండ్లు మార్కింగ్ చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చేపట్టిన నాణ్యత గురించి హౌసింగ్ పిడి భాస్కర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతతో పాటు నిత్యం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడు ఆరిఫ్ తో మాట్లాడారు. ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా బేస్మెంట్ వరకు పూర్తి చేసినట్లు, ఇంకా డబ్బులు రాలేదు అని చెప్పారు. మేస్త్రీలకు ఎంత డబ్బులు ఇస్తున్నారు కలెక్టర్ అడిగారు. 3 లక్షల 50 వేల వరకు ఇస్తున్నట్లు లబ్ధిదారులు చెప్పారు. అంత డబ్బులు ఎందుకు ఇస్తున్నారు? మండల స్థాయిలో ధరల కమిటీ మేస్త్రీ లతో మాట్లాడి తక్కువ ఖర్చుతో నిర్మించేలా ధరలు నియంత్రణ చేయాలని ఎం.పి.డి. ఓ ను ఆదేశించారు. తహాశీల్దార్ కార్యాలయం,పి. హెచ్. సి.తనిఖీ చేసిన కలెక్టర్ తహాశీల్దార్ కార్యాలయం ను తనిఖీ చేశారు తహసిల్దార్ కార్యాలయం ఆవరణ పరిశీలించి చెత్త చెదారం గమనించి వెంటనే క్లీన్ చేయాలని ఆదేశించారు. తహాశీల్దార్ కార్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలని,వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. మండలంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపి.నమోదు గురించి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఓపి 82 మంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ తెలిపారు ఆసుపత్రిలో వార్డులు,ల్యాబ్ తిరిగి పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవ అందించాలని కలెక్టర్ ఆదేశించారు సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, అంటు వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అక్కడ ఉన్న లేబర్ రూమ్ పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస రెడ్డి, తహాశీల్దార్ పులి రాజు, ఎం.పి.డి.ఓ గీతాంజలి తదితరులు ఉన్నారు.

# జిల్లా అభివృద్ధి నా ధ్యేయం

**- నా రాజకీయ జీవితం ప్రజాసేవకే అంకితం**
**- తెల్లరేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి**

**గోపాలపేట మేజర్‌న్యూస్:** జిల్లా అభివృద్ధికి శాయి శక్తుల కృషి చేస్తానని నా రాజకీయ జీవితం ప్రజ సేవకే పాటుపడతానని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో గోపాలపేట రేవల్లి ఏదుల మండలాల లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ సురభితో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చిన్నప్రతి హామీని నెరవేరు స్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శవంతంగా నిలుస్తుందని అన్నారు గత 10 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న రేషన్‌కార్డుల లబ్ధిదారుల కల కాంగ్రెస్ నెరవేరుస్తుందన్నారు 10 సంవత్సరాల నుండి కొత్తరేషన్ కార్డులు లేక పెళ్లయిన వారి పేర్లు పిల్లల పేర్లు రేషన్ కార్డులో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు వనపర్తి జిల్లాలో 37,962 కొత్త రేషన్ కార్డు మంజూరు చేసినట్లు వివరించారు రైతు భరోసా రైతు రుణమాఫీ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను రైతు రుణమాఫీ ద్వారా రాష్ట్రంలో 26 లక్షల రైతుల రుణాలు మాఫీ చేయడం జరిగింది అన్నారు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు ఎస్సీ వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ న్స్ చేయడం జరిగిందని కులగనన చేసి బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ పాస్ చేసి గవర్నరుకు పంపడం జరిగిం దన్నారు అదేవిధంగా బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం అడ్డంకులు సృష్టించి ఆమోదం తెలపడం లేదన్నారు ధరణిని అడ్డుపెట్టుకొని గత పాలకులు కబ్జాలకు పాల్పడ్డారని భూభారతి చట్టం ద్వారా వాటిని తిరిగి స్వాధీనం చేసుకున్నందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు సంపాదనపై ఆసక్తి లేదని జిల్లా అభివృద్ధి ప్రజాసేవకే పాటుపడతారని అన్నారు





**బృహతరమైన ప్రక్రియ రేషన్ కార్డులు : కలెక్టర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డుల ప్రక్రియ బృహత్తరమైనదని కార్డుల జారీ నిరంతరం కొనసాగుతుందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతరం ప్రక్రియ అని ఇంకా ఎవరైనా రేషన్ కార్డు రానివారంటే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వ నెరవేర్చిందని కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునికరించడం జరిగిందని వివరించారు కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు గోపాల్పేట రేవల్లి ఏదుల మండలాలు కలిపి 3500 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అందులో 300 కొత్త రేషన్ కార్డులు ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్ తాసిల్దార్ పాండు నాయక్ లక్ష్మి మల్లికార్జున్ డిప్యూటీ తాసిల్దార్ తిలక్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ నాయకులుశివన్న కొంకి రమేష్ నాగరాజు గోపాల్ యాదవ్ నారాయణ రెడ్డి తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారంలో ఉద్యోగ జేపీసీ వైఫల్యం
### ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ హుస్సేన్

**పాలమూరు మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంచేయడం లో ఉద్యోగ జేపీసీ నాయకులు వైఫల్యం చెందారని, లోలోపల ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ పైకి మాత్రం అధికారుల తీరు వల్లనే సమస్యలు పరిష్కారం కావడం లేదని చెప్పడం సిగ్గుచేటని తెలంగాణ ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటే ఒక్క క్షణం లో ఉద్యోగుల అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడంలో జేపీసీ నాయకులు వెనకడుగు వేస్తున్నారని,పోరాట పటిమ చచ్చి పోయిందని, ప్రభుత్వానికి పూర్తిగా సరెండ అయ్యారని ఆరోపించారు. పీ ఆర్ సీ డీ ఏ లు పెండింగ్ బిల్లులు, రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యోగులే ఉద్యమ బాట తప్ప వేరే మార్గం లేదని తెలిపారు.

## స్నేహానికన్న మిన్న లోకాన లేదురా
### -ఆపదలో ఉన్న స్నేహితునికి రూ.75వేలు సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న స్నేహితునికి ఆర్థిక సహాయం అందించి స్నేహం విలువ సమ సమాజానికి తెలిపారు స్నేహితులు. మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన మైనోద్దీన్ ఇటీవల ప్రమాదంలో కాళ్లు ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకున్న కారుకొండ ఉన్నత పాఠశాలలో 1993-94 బ్యాచ్ కి చెందిన తోటి స్నేహితులు మైనుద్దీన్ కు గురువారం రూ.75వేలు అందించి తమ స్నేహాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో 1993-94 బ్యాచ్ కి చెందిన అరవింద్ కుమార్,కేసీ రెడ్డి లింగయ్య,కేసీ రెడ్డి శ్రీనివాసులు,కేసీ రెడ్డి రాజ్ కుమార్(రేషన్ డీలర్)కేసీ రెడ్డి శ్రీనివాసులు,శశిధర్ రెడ్డి,రవి చారి,వార ప్రసాద్ పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌కు గురై రెండు పాడి ఆవులు మృతి





**వంగూరు మేజర్ న్యూస్ :** కరెంట్ షాక్ కు గురై రెండు పాడి ఆవులు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మాచినోని పల్లి గ్రామ రైతు రాజగోపాల్ రావుకి చెందిన రెండు పాడి జెర్సీ ఆవులను మేత నిమిత్తం మండల కేంద్రానికి చెందిన భాస్కరరావు రైతు పొలంలో ఉంచడం జరిగింది. బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగడంతో రెండు పాడి ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. వీటి విలువ రెండు లక్షలు ఉంటుందని రైతు బాధను వ్యక్త పరుస్తూ ప్రభుత్వపరంగా ఆదుకోవాలన్నారు.

## బుద్ధారం చెరువు చివర కట్ట తెగి పొలాలు మునక





**గోపాలపేట మేజర్ న్యూస్ :** బుద్ధారం పెద్ద చెరువు చివరన అలుగు దగ్గర ఉన్న కట్ట తెగి పోయి పొలాలు మునిగిపోయాయి అని రైతులు వాపోయారు చెరువులోనికి నీళ్లు కాలువల ద్వారా రావడంతో కట్టపనులు జరుగు తుండగా నీళ్లలో ఒత్తిడికి చివరన ఉన్న కట్ట తెగి పోయింది దీంతో చెరువు వెనకాల ఉన్న పొలాల్లోకి నిండి పంటలు మునిగిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు కట్ట చివరి భాగంలో మట్టికూలుతూ తెగిపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు కాంట్రాక్ట్ దృష్టికి తీసుకువచ్చిన నిర్లక్ష్యం చేశారని రైతులు వ్యాపారు ఈ విషయంపై ఇరిగేషన్ డిఈ గఫార్‌ని వివరణ అడగగా కట్ట చివరి భాగం గట్టిగా లేకుండా మెత్తగా ఉండేది తెగిపోయిన వెంబడి మరమ్మతులు చేయించామని నష్టపోయిన రైతులతో మాట్లాడుతానని తెలిపారు.

## నూతన రియల్ వెంచర్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి...
### వెంచర్ లో 10 శాతం భూమిని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయాలి...
### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి
### శ్రీనివాసపురం వెంచర్ కు అనుమతులు ఇచ్చిన లే అవుట్ కమిటీ.....





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కొత్తగా చేసే వెంచర్లు నిబంధనలకు అనుగుణంగా ఉండి అన్ని మౌలిక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురం వద్ద సర్వే నెంబర్ 62/2 లో కొత్తగా ఏర్పాటు చేయనున్న వెంచర్ లేఅవుట్ డ్రాఫ్ట్ ఆమోదం కోసం కమిటీలో పరిశీలించారు. గూగుల్ మ్యాప్ ద్వారా లేఅవుట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ భూమి పట్టా ఎవరి పేరున ఉంది, ఎవరు కొనుగోలు చేశారు అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇరిగేషన్ కాలువ, నాలా వంటి సమస్యలు పై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని అధికారులు తెలపడంతో వెంచర్ కు డ్రాఫ్ట్ ఆమోదం తెలిపారు. వెంచర్ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని, నిబంధనల ప్రకారం రోడ్లు ఏర్పాటు చేసి రోడ్డు స్థలం, 10 శాతం స్థలం ప్రభుత్వానికి రిజిష్టర్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, డెవలపర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రశ్నిస్తే కేసులు
### - గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజా పరిపాలన అంటూ గొప్పగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ముందస్తు అరెస్టులు కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ అన్నారు. గురువారం గాంధీభవన్ ముట్టడి నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండిస్తూ మాట్లాడారు. గిరిజన విద్యార్థులకు ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్పు విడుదల చేయాలని,గిరిజన గురుకులాలు ఏర్పాటు చేయాలని తమ సంఘం ఆధ్వర్యంలో గాంధీ భవన్ ముట్టడి పిలుపు ఇస్తే తమ సంఘం కార్యకర్తలను అక్రమంగా ముందస్తు హౌస్ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.

## బీసీ రిజర్వేషన్ బాధ్యత బీజేపీ తీసుకోవాలి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో గురువారం సావిత్రిబాయి పూలే ఆశయ సాధనం కోసం బీసీలంతా ఏకం కావాలని మన అధికారం మన లక్ష్యం నినాదంతో ముందుకు సాగాలని బీసీ మేధావుల సంఘం ప్రధానకార్యదర్శి ప్రభాకర్ అన్నారు. బీసీ మహిళలు బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో మేము సైతం పార్లమెంటులో బిల్లు పెట్టేదాకా ఎన్ని ఉద్యమాలకైనా సిద్ధమని అదే విధంగా బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ మాట్లాడుతూ ,బీసీ జనాభా 60 శాతం పైన ఉన్న బీసీలకు పార్లమెంటులో 50 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న ప్రేమను పార్లమెంటులో బిల్లు పెట్టి బీసీలకు భరోసా ఇచ్చే బాధ్యత ప్రధానమంత్రి మోదీ , అలాగే ప్రతిపక్షాలకు ఉండాలని అదేవిధంగా బీసీలకు విద్యా రాజకీయ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని వారు కోరారు. బీసీ మహిళ ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ,మహిళలకు ఎంత శాతం విద్యా రాజకీయ యందు ఎంత శాతం రిజర్వేషన్ ఇస్తారో అది కూడా తెలంగాణ రాష్ట్రం మరియు కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని చటసభల్లో వాటిని కూడా ప్రకటించాలని అన్నారు. ఈ అవనిలో స్త్రీల పాత్ర ఎంతో ఉంది కావున మా వాటా ఎంత అనేది ప్రభుత్వము వెల్లడించాలని లేకుంటే ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు. కార్యక్రమంలో మమత ,జ్యోతి ,అక్తర్ బేగం,మంజుల ,వాణి ,రాధా ,శ్రీదేవి ,అమీనా బేగం ,సౌజన్య ,రవీందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇసుక మాఫియాగా మారిన కాంగ్రెస్ నాయకులు
### బీఎస్పీ ఊట్కూర్ మండల అధ్యక్షులు కొక్కు గౌతం





**ఊట్కూరు మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు పెద్ద వాగు నుండి రాత్రి పగలు తేడాలేకుండా ఇసుక మాఫియా చెలరేగుతుందని బీఎస్పీ మండల అధ్యక్షులు కొక్కు గౌతం ఆరోపించారు. గురువారం ఉట్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మక్తల్ అక్రమంగా ఇసుక దందాలను ప్రోత్సహించి,ప్రభుత్వ సంపదను దోచుకున్నారని ఆరోపించారు. నాటి పాలకుల లాగే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక మాఫియాగా మారి ప్రభుత్వ సంపదను దోచుకుంటున్నారని మండిపడ్డారు. మంత్రి సొంత నియోజకవర్గంలో అక్రమ ఇసుక దందాలు జరుగుతుంటే మంత్రి గారికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ సంపదను కాపాడాల్సిన రెవెన్యూ,పోలీసు ఉద్యోగులు సైతం ఇసుక మాఫియాకు సహకరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఇసుక అక్రమ రవాణాన్ని అరికట్టకపోతే ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## పులిమామిడి లో మాదక ద్రవ్యాల పై అవగాహన..



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా లోని ఊట్కూర్ మండలంలోని పులిమామిడి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా వాలంటీర్ లక్ష్మీకాంత్, మాట్లాడుతూ ఈ డ్రగ్స్ అనేది మన దేశానికి పట్టిన రోగం అని, గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి, వాటిని తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని డ్రగ్స్ కి దూరంగా ఉండాలని అన్నారు. యువత మీదే టార్గెట్ చేస్తున్నారని, యువత ఈ మాదక ద్రవ్యాలకు బానిస అవ్వకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీస్కోనిరావలని కోరారు.. ఈ కార్యక్రమంలో నష ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్ లక్ష్మీకాంత్, స్టాఫ్, మరియు పిల్లలు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకోండి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన బాల బాలికల నుండి 2025 - 26 విద్యా సంవత్సరానకు హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ , బేగంపేట్, రామంతాపూర్‌ల యందు 1వ, తరగతిలో ( డే స్కాలర్) ప్రవేశముల కొరకు దరఖాస్తులు కోరుచున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దరఖాస్తులను ఆగస్టు 8 లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, రూం నంబర్.123, మొదటి అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, పాలకొండ, మహబూబ్ నగర్ నందు పూర్తిచేసిన దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలిపారు.దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం లో ఉచితముగా పొందవచ్చని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 12 న లాటరీ పద్ధతి ద్వారా (6)గురిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి ఎంపికకు పంపనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేయు బాలబాలికలు తేదీ. 01.06.2018 నుండి 31.05.2019 మధ్య కాలంలో జన్మించిన వారు అర్హులని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ. 1,50,000, పట్టణ ప్రాంతం వారికి 2 లక్షల రూల లోపు ఉండాలని తెలిపారు. కుల, నివాస, ఆదాయ, ధృవీకరణ పత్రములు తహసీల్దార్ / మీ సేవ ద్వారా పొందిన వాటిని జిరాక్సు ప్రతులను దరఖాస్తునకు జతపరచి సమర్పించాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మహమూద్ చాంద్ పాషా (45) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ స్పందించి మానవతా దృక్పథంతో 5000 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో గాజుల శ్రీను మన్యం నాయక్ ఎండి మతిన్ బాలు రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాల డిప్యూటీ వార్డెన్, సూపర్వైజర్‌ల సస్పెండ్ : జిల్లా కలెక్టర్



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం అల్లంపూర్ చౌరస్తాలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మొన్న పదవ తరగతి విద్యార్థులు గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేవు అని ఆహారం సరిగా పెట్టడం లేదని పలు హాస్టల్ సమస్యల పైన రోడ్డుపై రాస్తారోకోగా వెళ్లగా ఇట్టి ఘటన గురించి తెలుసుకున్న కలెక్టర్ బి.ఏం సంతోష్ నిన్న గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకుని అందుకు కారణమైన డిప్యూటీ వార్డెన్ రజిత , సూపర్వైజర్ నవీన్, హౌస్ మాస్టర్‌లను హెచ్చరిస్తూ తక్షణమే విధులు నుండి సస్పెండ్ చేస్తూ మిమ్ములు జారీచేశారు. కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పిల్లలకు మౌలిక వసలతో పాటు సరైన అన్ని రకాల వసతులు కల్పించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని గురుకుల పాఠశాల సిబ్బందికి తెలిపారు.

## డే స్కాలర్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన బాల బాలికల నుండి 2025 - 26 విద్యాసం.నకు హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేట్, రామంతాపూర్‌లో 1వ తరగతిలో ( డే స్కాలర్) ప్రవేశముల కొరకు దరఖాస్తు లు కోరబడుచున్నవనీ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ తెలిపారు.ఈ దరఖాస్తులన ఆగస్ట 8తేదీలోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం రూము నంబ ర్.123, మొదటి అంతస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయ ముల సముదాయము పాలకొండ, మహబూబ్‌నగర్‌లో పూర్తిచేసిన దరఖాస్తులను సమర్పించవలేనని తెలిపారు. ఈనెల 1 నుండి దరఖాస్తులను ఉచితముగా పొందవచ్చునని తెలిపారు. జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను ఆగస్ట్13న నాడ లాటరీ పద్ధతి ద్వారా 6గురుని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి ఎంపికకు పంపబడు నని తెలిపారు. దరఖాస్తు చేసుకొను బాలబాలికలు తేదీ.01.06.2018 నుండి 31.05.2019 మధ్య కాలంలో జన్మించిన వారు అర్హులు అని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1,50,000 గ్రామీణ ప్రాంత, 2,00,000 పట్టణ ప్రాంతం వారికి ఉండవలెను. కుల, నివాస, ఆదాయ, ధృవీకరణ పత్రములు తహసీల్దార్ / మీ సేవ ద్వారా పొందిన వాటిని జిరాక్సు ప్రతులను దరఖాస్తునకు జతపరచి సమర్పించా లని తెలిపారు.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును సందర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నారాయణపేట, గద్వాల, పర్యటనలో భాగంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును సందర్శించి వివాహ వేడుకలకు హాజరైన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఒక వివాహ వేడుకలకు హాజరైఎందుకు విచ్చేసిన తెలంగాణ జాగృతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముందుగా జూరాల ప్రాజెక్టు చేరుకొని అక్కడ కృష్ణమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గద్వాల పట్టణంలోని వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చంపపేట లాంటిదని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో నుండి గెలుపొందిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేయడంపై సుప్రీంకోర్టులో అనర్హత ఎమ్మెల్యేలుగా ప్రకటించాలని కేసు వేయడంతో విచారించిన సుప్రీంకోర్టు నిర్దిష్ట కాలం మూడు నెలల్లోపు పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునే విధంగా స్పీకర్కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినందున గడువులోపు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా పార్టీ మారినట్లు ఆమె గుర్తు చేశారు.

## రాజకీయ పార్టీలకు అతీతంగా జర్నలిస్టులు తమవృత్తిని కొనసాగించాలి

### - ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణ టీడబ్ల్యు జేఏఫ్ నూతన కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యేను ఆయన నివాస గృహం దగ్గర మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు వనపర్తి పట్టణ అధ్యక్షుడు కడమంచి శేఖర్ ప్రధానకార్యదర్శి దుప్పల్లి సురేష్ పూలమొక్క అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జర్నలిస్టు లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకపోవాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండి జర్నలిస్టులు తమవృత్తిని కొనసాగించాలన్నారు. మంచి, చెడును గుర్తించి ప్రజలను మేల్కొలిపే వార్తలు రాయాలన్నారు. ఈ సమాజంలో ప్రధాన భూమిక పోషించేవి పత్రికలన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ, మహిళ సాధికారిత, ఉద్యోగ, ఉపాది, శాస్త్ర సాంకేతిక రంగంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు వెయ్యి కోట్ల నిధులు తీసుకరావడం జరిగిందన్నారు. అదే విధంగా అన్ని పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని, ఒక ఐటీ టవర్ పనులకు టెండర్లు కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రపంచానికి తెలియప రుచాల్సిన గురుతర బాధ్యత జర్నలిస్టు లపై ఉందన్నారు. జర్నలిస్టు లు అందరికి మార్గదర్శకు లుగా ఉండాలని ఆయన కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాదన్నారు. ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు ఇప్పించే విధంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. అదే విధంగా ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారదిగా ఉండి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలు మంజూరు చేయిస్తానన్నారు. పవిత్రమైన పత్రిక రంగాన కలంకం చేయకుండా జర్నలిస్టులు మలుసుకోవాలన్నారు. జర్నలిస్టులకు అన్ని వేళల్లో తానుఅండగా ఉంటానని, అందుకు జర్నలిస్టులు కూడా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను రాయాలన్నారు. టీడబ్ల్యు జేఏఫ్ జర్నలిస్టు లందరికీ ఆయన హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా టీడబ్ల్యు జేఏఫ్ అధ్యక్షులు అంబటి స్వామి జర్నలిస్టుల సమస్యలు ఎమ్మెల్యేదృష్టికి తీసుకపోగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యుజేఏఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, మహబూబ్ నగర్ టీడబ్ల్యు జేఏఫ్ అధ్యక్షులు వాకిటి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, బంకల రవి, కోశాధికారి పవన్ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి నిరంజన్, హుస్సేన్, జిల్లా సహాయ కార్యదర్శులు ,విష్ణువర్ధన్ సాగర్, బాలరాజు, ప్రవీణ్ కుమార్, ప్రచార కార్యదర్శి సుజిత్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు ఎం.డి ముజీబ్ కార్యదర్శి చాంద్ బాషా, కోశాధికారి సిరిగిరి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఉప ఎన్నికకు సిద్ధం కావాలి

### - బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా.కురువ విజయ్ కుమార్




**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఉపఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకుడు డా.కురువ విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేల ఫిరాయింపుపై మూడునెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ ను ఆదేశించడం దేశ శాసన చరిత్రలో కెలకమైన పరిణామమని ఇది ప్రజాస్వామ్యాన్ని కాపాడే తీర్పు అని అన్నారు.పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికలకు సిద్ధపడాలని డిమాండ్ చేశారు.పార్టీ నుంచి గులాబీ జెండాతో, కెసిఆర్ ఫోటోతో గెలిచిన గద్వాల ఎమ్మెల్యే రాజీనామా చేసి ఉపఎన్నికలకు సిద్ధపడాలని హితవు పలికారు.సుప్రీం కోర్టు తీర్పును స్పీకర్ గౌరవించి పది మంది ఎమ్మెల్యేల పై అనర్హత వేటు వేయాలని, స్పీకర్ పిటిషన్ ఇచ్చిన ఏడు నెలల తర్వాత ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయడాన్ని తప్పు పట్టడం బీఆర్ఎస్ సాధించిన విజయమన్నారు. స్పీకర్ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వంతంత్రంగా వ్యవహరించి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని, గతంలో సుప్రీం కోర్టు స్పీకర్ ను ఆదేశించజాలదని తప్పుడు వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఈ తీర్పు నేపథ్యంలో బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ ఫిరాయింపులను నివారించేందుకు పార్టీ మారగానే ఎమ్మెల్యేలు అసెంబ్లీ సభ్యత్వం కోల్పోయేలా చట్టం తెస్తామని గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఏఐసీసీ మేనిఫెస్టో లో వాగ్దానం చేశారని సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యం లో తన మేనిఫెస్టో మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా పార్టీ మారిన ఎమ్మెల్యేల పై అనర్హత వేటు వేయాలని రాహుల్ గాంధీ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కు లేఖ రాయాలన్నారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతూ రాజ్యాంగాన్ని ఉల్లంఘించే చర్యలను రాహుల్ గాంధీ అనుమతించడం ఆయన ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని,నీతులు చెబుతూ గోతులు తవ్వే చర్యలకు పాల్పడితే ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం నీరు కాదు మురుగు నీరు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలోనిప్రధాన రహదారి వెంట ఇరువైపులా కొంతకాలంగా ఊరి నుంచి వచ్చే మురుగునీటి కాలువల నీరు, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ నీరు కలిపి యదేచ్ఛగా పారుతున్నాయి, ఫలితం పోగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు, ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్య పాత్ర వహించడంతో రోడ్డు వెంట రాకపోకలకు ప్రజలు తీవ్ర అవస్థలు గురవుతున్నారు. మండల సమూదాయం, ఎస్బిఐ బ్యాంకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హనుమాన్ విగ్రహం, కళాశాల మలుపు రోడ్డు తదితరచోట్ల మురుగునీరు ఎగిసి రోడ్డుపై పారుతూ దుర్వాసనలను వెదజల్లుతున్నాయి, ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు, అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,

నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757